వైభవంగా రమాసహిత సత్యనారాయణ స్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్,మార్చి 25: రామంతాపూర్ ఇందిరానగర్‌లోని రమా సహిత సత్యనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమ వారం స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి అభిషేకం అర్చన, స్వామి వారి ఎదుర్కోళ్లు తదితర కార్య క్రమాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు , వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి కల్యాణం జరిగింది. ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోట్ల నర్సింహా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,కొప్పు నర్సింగ్‌రావు,సూరంశంకర్, చాంద్‌పాష,శంకర్, బొబ్బలవెంకట్‌రెడ్డి,ప్రశాంత్,రాజు,కున్నలక్ష్మిబాయ్,ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



డాక్టర్లను చికిత్స వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారి, ఎంపీ అభ్యర్థి రాగిడి

ఉప్పల్: ఉప్పల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఈర్షాద్‌ఖాన్ తాతా ఇబ్రహీం ఖాన్ రామతాపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కా జిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సోమ వారం ఆసుపత్రికి వెళ్లి అతన్ని పరామర్శించి, మెరుగైన వైద్యం అందిం చాలని వైద్యులను సూచించారు. కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం

స్వామివారికి మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

కీసర, మార్చి 25: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆల యంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి గర్భాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పంచా మృతాలతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



కీసర, మార్చి 25: కీసరలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవా రం ఉదయం వేదపండితులు స్వామివారికి ప్రత్యేక అభికం,మహాపడిని వెలిగించారు.కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శామీర్‌పేట,మార్చి25: మరమ్మతుల కారణంగా 33-11కేవీ ఉద్దె మర్రి సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఉద్దెమర్రి, ఉషార్‌పల్లి గ్రామాలతో పాటు వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సురేందర్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

మణిరత్నం (ఫైల్)

కీసర, మార్చి25: వ్యక్తి అదృశ్యమైన ఘట న కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది.సీఐవెంకటయ్య కథనం ప్రకారం . నాగారం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లిలో సంకోజు మణిరత్న, భార్య స్వాతితో నివాసం ఉంటున్నారు. మణిరత్నం సాఫ్ట్‌వేర్ ఉద్యో గం చేస్తున్నాడు.ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో స్వాతి తన తల్లిగారిల్లు అయిన జవహర్‌నగర్‌కు వెళ్లింది. మణి రత్నం(32) ఈనెల 23న వాకింగ్‌కు వెళుతున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. ఆయన ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేదు. దీంతో సోమ వారం లక్ష్మణ్‌చారి అనే వ్యక్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు

ఘట్‌కేసర్,మార్చి25: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సైదులు కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ పోలీస్టేషన్ పరిధిలోని కొండాపూర్‌లో నివాసం ఉండే ఆవుల అంజమ్మ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం తెలుసు కున్న పోలీసులు ఆమె నివాసాన్ని సోదా చేయగా ఎంసీఎస్కీ బాటిళ్ళు 5,కీటిన్నీ విస్కి బాటిళ్ళు 30 దొరికాయి. వీటి విలువ దాదాపు రూ.7 వేలు ఉంటుందని తెలిపారు.సదురు మహిళపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో..

బోడుప్పల్: మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మేడిపల్లి సాయిరాంన గర్ కాలనీకి చెందిన బానోతు శివ కొంత కాలంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న ఎస్ఓటీ పోలీ సులు సోమవారం ఆ షాపుపై దాడిచేసి నిర్వాహకుని అదుపులోకి తీసు కుని, సుమారు 64లీటర్ల వివిధ బ్రాండ్లకు చెందిన మద్యాన్ని స్వాధీనం చేసుకొని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మియాపూర్, మార్చి 25: హైదర్‌నగర్ డివిజన్ , కిందికుంట పార్కు లో పిక్కెల్ ఐ దవాఖాన ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ప్రారం భించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు అబ్దుల్ రషీద్, కృష్ణ, పూజిత, వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హోలీ.. రంగోజి

- పలు చోట్ల కాముడి దహనాలు
- ఘనంగా హోలీ సంబురాలు
- చిన్నాపెద్ద తేడా లేకుండా రంగలు చల్లుకున్న జనం

మల్కాజిగిరి/ఉప్పల్/మేడ్చల్ జోన్ బృందం, మార్చి 25: హోలీ సంబురాలు సోమవారం ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల వాప్తంగా ఘనంగా జరిగాయి. మేడ్చల్, శామీ ర్‌పేట, మూడుచింతపల్లి, ఘట్‌కేసర్, కీసర మండలాలు, ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లు, ఉప్పల్,మల్కాజిగిరి పరిధిలో హోలీ సంబురాలు మిన్నంటాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభా కాంక్షలు చెప్పుకున్నారు. మహిళలు కూడా ఉత్సాహంగా సంబురాల్లో పాల్గొన్నారు. మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్, జయశంకర్ చౌరస్తా, ఎన్‌జీవోస్ కాలనీ, కిందిబస్తీ, రైల్వే కాలనీ తదితర కాలనీల్లో సంబురాలు జరుపుకున్నారు.

మేడ్చల్‌కలెక్టరేట్: నాగారంలో రంగులుచల్లుకొని ఆనందంతో కేరింతలు కొడుతున్న చిన్నారులు

మల్కాజిగిరి సర్కిల్ సఫిల్‌గూడలో సంప్రదాయ దుస్తుల్లో హోలీ వేడుకల్లో పాల్గొన్న మార్వాడీలు

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో రంగులు చల్లుకుంటున్న యువకులు, చిన్నారులు

మల్లాపూర్ డివిజన్‌లో రంగులు చల్లుకుంటున్న మహిళలు

మల్లాపూర్:మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ భక్షిగూడ కాలనీలో

కీసరలో హోలీ సంబురాల్లో యువకులు

బోడుప్పల్: కమలానగర్ కాలనీలో హోలీ చిన్నారులు

జవహర్‌నగర్‌లో హోలీ సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు

కీసర: చీర్యాల్‌లో..

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో ...

శామీర్‌పేట: ఆలియాబాద్‌లో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని హోలీవేడుకల్లో యువకులు, నాయకులు

మల్కాజిగిరి:మచ్చబొల్లారంలో ...

మేడ్చల్: కామదహనంలో పాల్గొన్న రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు

మల్కాజిగిరి: వెంకటాపురం డివిజన్ భూదేవినగర్‌లో హోలీ వేడుకలో కార్పొరేటర్ సబితాకిశోర్ తదితరులు

ఆశీష్ సాహిత్య సమాజ సేవా ట్రస్టు లోగో ఆవిష్కరణ

కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ కేంద్రంలో రచయిత్రి మొండ్రేటి సత్య వీణా స్థాపించిన ఆశీష్ సాహిత్య సమాజ సేవా ట్రస్ట్ లోగోను, రామంభజే పుస్తకాన్ని సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీ కుమారి, గనులశాఖ విశ్రాంత డైరెక్టర్ వి.వేణు గోపాల్‌లు ఆవిష్కరించారు. సమాజంలోని పేద విద్యార్థులకు సహాయాన్ని అందించేం దుకు సేవా ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గంట మనోహర్‌రెడ్డి, దీపక్ న్యాతి, సాధనాల వెంకటస్వామి, రామకృష్ణ, చంద్రమౌళి, రామారావు, సూర్యప్రకాష్‌రావు, వర్ల వేణు గోపాల్, రాంబాబు, ఆశీష్, విజ్ఞత్, అనీష్, శైలజ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 25

రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ డాక్టర్‌కు తీవ్రగాయాలు

దుండిగల్,మార్చి25: వేగంగా దూసుకు వచ్చిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మూలమ లుపు వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్ట గా.. డివైడర్ రాళ్లు ఎగిరి రోడ్డుపై అటుగా బైక్‌పై వెళ్తున్న ఆర్ఎంపీ డాక్టర్‌కు తగిలి అత నికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం...దుండిగల్ మున్సిపా లిటీ పరిధి,గండిమైసమ్మచౌరస్తా వద్ద క్లీనిక్ నడుపుతున్న విఘ్నేష్ ఆర్ఎంపీ డాక్టర్ సోమ వారం ఉదయం బైక్‌పై షాపూర్‌నగర్‌కు వెళ్లి.. తిరిగి గండిమైసమ్మ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో బహదూర్‌పల్లి,శ్రీరాంనగర్ మూల మలుపు వద్దకు రాగానే.. ఎదురుగా వేగంగా దూసుకువచ్చిన ఆర్‌కే ట్రావెల్స్‌కు చెందిన బస్సు డివైడర్‌ను ఢీ కొనడంతో డివైడర్ రాళ్లు ఎగిరి విఘ్నేష్‌తో పాటు బైక్‌కు తలగడంతో తీవ్ర గాయాలైన అతడిని చికిత్స కోసం ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేర కు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రతి రోజు నడక, వ్యాయామం, యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించ వచ్చని రెయిన్‌బో విస్తాస్ రాక్ గార్డెన్ అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గేటెడ్ కమ్యూనిటీల ఐక్యత కోసం రెయిన్‌బో విస్తాస్ రాక్ గార్డెన్, మెరినా స్కైవాక్ కమ్యూనిటీల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 5,3కే రన్ పోటీలను మధుసూదన్‌రెడ్డి, సైబర్ సిటీ వంశీకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నగరంలో నివసి స్తున్న ప్రజలంతా చక్కని ఆరోగ్యం కోసం ప్రతి రోజు నడకకు సమయాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పురుషులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులను అందించారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 25

నియోజకవర్గ అధ్యక్షుడిగా సంజీవరెడ్డి

మియాపూర్, మార్చి 25:శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డిగా నల్లా సంజీవరెడ్డి నియా మకమయ్యారు. గౌరవాధ్యక్షు డిగా కృష్ణను నియమిం చారు.ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జి జగదీశ్వర్ గౌడ్‌ల చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందకున్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన నియోజ కవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ సహా జిల్లా పార్టీ నతలు, ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్,మార్చి25: ఈఎంఆర్ఐలో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్టు ఆ సంస్థ ప్రోగ్రాం మేనే జర్ షేక్ జాన్ షాహిద్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవ ర్‌తో పాటు పలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలి పారు. 10వతరగతి ఉత్తీర్ణులై, 23 నుంచి 35 ఏండ్లలోపు ఉన్న వారు అర్హులని తెలిపారు. డ్రైవర్ ఉద్యోగాలకు ఎల్ ఎంవీ బ్యాడ్జ్ కల్గి ఉండాన్నారు. ఎంపికైన వారు హైదరా బాద్ జిల్లాలో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఇం టర్వ్యూ ఈ నెల 26వ తేదీ నుంచి 30 వరకు కింగ్‌కోఠి లోని 108 రీజినల్ కార్యాలయంలో ఉదయం 10 నుం చి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు నిజ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ ప్రతిని కూడా వెంట తీసుకురావాలని సూచిం చారు. సమాచారం కోసం 9502765108,88011 11700నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

యువతి అదృశ్యం

గాయత్రి(ఫైల్)

మేడ్చల్, మార్చి 25 : యువ కుడి వేధింపుల కారణంగా యువతి అదృశ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మురళీధర్ కథ నం ప్రకారం...ఘట్‌కేసర్ ము న్సిపాలిటీ అన్నోజిగూడకు చెం దిన నాగేశ్వర్‌రావు మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఆయన ఈ నెల 22న తన కూతురు గాయత్రి(27)కి ఆరోగ్యం బాగా లేని కారణంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ దవాఖాన వద్ద దింపి, ఇం టికి వచ్చాడు. అయితే గాయత్రీ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో నాగేశ్వర్‌రావు చుట్టు పక్కలా, తెల్సినవారు, బం ధువులు, స్నేహితుల వద్ద వాకబు చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఆమె గదిలో వెతకగా ఆమె రాసిన లేఖ లభించింది. నరేశ్ అనే వ్యక్తి తనను వేధిస్తు న్నానని, అతడి వేధింపుల కారణంగా తాను చనిపోవా లని అనుకుంటున్నానని రాసి ఉంది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మురళీధర్ తెలిపారు.

అమ్మవారికి పూజలు..

మాదాపూర్, మార్చి 25: హఫీజ్‌పేట్ డివిజన్, హుడా కాలనీలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా సోమ వారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు..

- తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలి
- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, మార్చ్ 25: పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అరెక పూడి గాంధీ అధికారులను ఆదేశించారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ ప్రధాన గేట్ నుంచి కల్వరి టెంపుల్ వద్ద ఉన్న రిజర్వాయర్ వరకు రూ. 40 కోట్ల వ్యయంతో చేపడుతున్న మాంజీరా మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ... మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవా లన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీపడకుండా పనులను చేయాలని అధికా రులకు సూచించారు. మంజీరా రోడ్డులో పాత పైప్‌లైన్ 1960లో వేయడం వల్ల.. ప్రస్తుతం లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతున్నాయని అన్నారు. లీకేజీల వల్ల రోడ్లు దెబ్బతినడంతో చుట్టు ప్రక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమస్యపై అప్పట్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువె ళ్లగా తక్షణమే స్పందించి నిధులు కేటాయించా రని అన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందిం చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తీరడం సంతోషంగా ఉందన్నారు. ఇంటింటికి స్వచ్ఛ మైన మంచినీరును అందిండమే ధ్యేయమ న్నారు. కొత్త పైప్‌లైన్ పనులను వేయడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.